సన్నాహక సమావేశానికి జిల్లా నేతల హాజరు

సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రులు హరీశ్‌రావు, గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, తదితరులు

కార్పొరేషన్, జనవరి 4: హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో లోక్ సభ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా గురువారం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రతినిధులతో సమావేశం జరిగింది. సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, గంగుల కమలాకర్, మహమూద్ అలీ, మాజీ స్పీకర్లు పోచారం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదనా చారి, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ కే కేశవరావు, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మేయర్లు, మాజీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇన్‌చార్జులు, పార్టీ జిల్లా అధ్యక్షులు, పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలుకే 'ప్రజాపాలన'

చొప్పదండి: దరఖాస్తును స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి, జనవరి 4: అభయ హస్తం ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నదని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. కాట్నపల్లిలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంపీపీ చిలుక రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ– భూమారెడ్డి, సర్పంచ్ లింగంపల్లి లావణ్య, ఎంపీటీసీ తార– లక్ష్మణ్, ఉపసర్పంచ్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డీఆర్డీవో లత, ఎంపీడీవో స్వరూప, ఎంపీవో రాజగోపాల్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ విజయసారథి, ఆర్ఐ త్రిపాల్ సింగ్, ఏపీఎం నర్మద, వార్డు సభ్యులు వీరయ్య, పోచమల్లు, జైపాల్ రెడ్డి, సాంబయ్యపల్లె సర్పంచ్ రామకృష్ణ, కొండగట్టు దేవస్థాన కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరద కాలువకు నీటిని విడుదల చేయాలి

గంగాధర, జనవరి 4 : వరద కాలువకు నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధికారులను కోరారు. వరదకాలువ చీఫ్ ఇంజినీర్‌తో ఆయన మాట్లాడారు. రెండు రోజుల్లో నీటిని విడుదల చేస్తామని అధికారులు తెలిపారు.

కరీంనగర్ నుంచి తరలివెళ్లేందుకు సిద్ధంగా ఉన్న మేయర్ సునీల్‌రావు, కార్పొరేటర్లు

చిగురుమామిడి మండలం నుంచి..

హైదరాబాద్‌కు తరలిన గులాబీ దండు

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం నిర్వహించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమీక్షా సమావేశానికి జిల్లా కేంద్రం నుంచి మేయర్ యాదగిరి సునీల్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు వాహనాల్లో తరలివెళ్లారు. అలాగే, సైదాపూర్ మండలం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, ఎంపీపీ సారబుద్ల ప్రభాకర్‌రెడ్డి, విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచులు చంద శ్రీనివాస్, కాయిత రాములు, ఎంపీటీసీ ఓదెలు వెళ్లారు. అలాగే, చిగురుమామిడి మండలం నుంచి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సాంబారి కొమురయ్య, సర్పంచులు సుద్దాల ప్రవీణ్, సన్నీల్ల వెంకటేశం, కానిగంటి భూమిరెడ్డి, బెజ్జంకి లక్ష్మణ్, ఎంపీటీసీ మిట్టపల్లి మల్లేశం, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, నాయకులు రామోజు కృష్ణమాచారి, మంకు శ్రీనివాస్ రెడ్డి, పెనుకుల తిరుపతి, గందె సంపత్, బెజ్జంకి రాంబాబు, ఆకవరం శివప్రసాద్, కత్తుల రమేశ్, ఎస్‌కే సిరాజ్, అనుమాండ్ల సత్యనారాయణ, పెనర రాజేశం, శ్యామకూర సంపత్‌రెడ్డి, దుడ్డెల లక్ష్మీనారాయణ, పెద్దపల్లి అరుణ్ కుమార్, నాగెల్లి రాజిరెడ్డి, తాటికొండ సందీప్ రెడ్డి, గడ్డం అనిల్ వెళ్లారు.

-కార్పొరేషన్/సైదాపూర్/చిగురుమామిడి, జనవరి 4

అంధులను ఆదర్శంగా తీసుకోవాలి

- కలెక్టర్ పమేలా సత్పతి
- ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, జనవరి 4: అంధులను ఆదర్శంగా తీసుకుంటే అద్భుత విజయాలు సాధించవచ్చని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని గురువారం నగరంలోని శాతవాహన విశ్వవిద్యాలయం సమీపంలో గల బ్రెయిలీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ, అంధత్వం కొంత లోటు కన్పించినా, జ్ఞాన నేత్ర రూపంలో అంధులు ప్రపంచాన్ని చూడగలిగే శక్తితో అర్థవంతమైన జీవితాన్ని గడుపుతారని అన్నారు. అంధత్వాన్ని వైకల్యంగా భావించి బాధపడితే భవిష్యత్ ఉండదని, 48 ఏళ్ల జీవన గమనంలో అంధుల కోసం లూయిస్ బ్రెయిలీ ప్రత్యేక లిపిని సృష్టించి, వారికి అంధత్వాన్ని జయించే ఆశాజ్యోతిగా మారాడని కొనియాడారు. ఆయన సృష్టించిన లిపితోనే ప్రస్తుతం అంధులు చదవడం, రాయడంతో పాటు కంప్యూటర్‌పై కూడా పనులు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి మనిషిలో ఏదో ఒక నైపుణ్యం దాగి ఉంటుందని, దానిని గుర్తించి సక్రమంగా వినియోగించుకుంటూ కష్టపడి అద్భుత విజయాలు సొంతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. అంధ విద్యార్థులను కలెక్టర్ దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా మాట్లాడారు. లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులకు ఉచితంగా కీబోర్డు ప్లే శిక్షణ ఇస్తున్న శిక్షకుడు రాజ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి ఎం సరస్వతి, అంధుల, బధిరుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు నర్మద, నాగలక్ష్మి, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కేశవ రెడ్డి, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్స్ అధ్యక్షుడు సురేశ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, చైర్మన్ సింగరాజు, సూపరింటెండెంట్ శ్రీనివాస్, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ సంపత్, సఖీ సెంటర్ నిర్వాహకురాలు రజినీ, మహిళా హబ్ కో–ఆర్డినేటర్ శ్రీలత పాల్గొన్నారు.

బడీడు పిల్లలను పాఠశాలకు పంపించాలి

బడీడు పిల్లలను పాఠశాలకు పంపించాలని కలెక్టర్ పమేలా సత్పతి తల్లిదండ్రులను కోరారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆపరేషన్ స్మైల్‌పై నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తప్పిపోయిన పిల్లల కోసం ప్రతి జనవరిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల ఒకటి నుంచి 31వ తేదీ వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీసు, కార్మిక, విద్య, రెవెన్యూ శాఖల సమన్వయంతో బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పని నుంచి విముక్తి కల్పించిన బాలలను పాఠశాలల్లో చేర్పించాలని, పిల్లలు ఇబ్బందుల్లో ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098కు ఫోన్ చేస్తే సంబంధిత అధికారులు వచ్చి సాయం చేస్తారని చెప్పారు. ఆపరేషన్ స్మైల్‌కు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. డీడబ్ల్యూవో సరస్వతి, ఆర్డీవో మహేశ్వర్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి, పరిశ్రమల శాఖ అధికారి నవీన్, కార్మిక శాఖ కమిషనర్ సామ్యేల్, డీఎంహెచ్‌వో డా. లలితాదేవి, డీసీపీవో శాంత, సీహెచ్ఎల్ సంపత్, సఖీ సమన్వయకర్త లక్ష్మి, పోలీసులు పాల్గొన్నారు.

తీరిన ప్రయాణ కష్టాలు

నమస్తే ఎఫెక్ట్

- అరగంటకో బస్సు నడుపుతున్న ఆర్టీసీ
- ఆనందంలో పోచంపల్లి 'ఆదర్శ' విద్యార్థులు

సంతోషంగా బస్సు ఎక్కుతున్న విద్యార్థులు

మానకొండూర్ రూరల్, జనవరి 4: పోచంపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు సాయంత్రం బస్సులు సమయానికి రాక, వచ్చినా సీట్లు దొరక్కపోవడం, కనీసం నిల్చొనివెళ్లే జాగ కూడా లేకపోవడంతో రాత్రి 8 గంటల వరకు అక్కడే పడిగాపులు కాస్తున్నారు. ఈ క్రమంలో 'నమస్తే తెలంగాణ'లో 'బస్సుల్లేక చీకట్లోనే విద్యార్థులు' శీర్షికన గురువారం కథనం ప్రచురితమైంది. అలాగే, తెలంగాణ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు కోమాకుల శ్రీనివాస్ సైతం ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌తో పాటు కరీంనగర్ ఒకటో డిపో మేనేజర్ మల్లేశం దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆర్టీసీ అధికారులు రోజూ 4.30, 5.00, 5.30 గంటలకు బస్సులు నడుపుతామని తెలిపారు. గురువారం అర గంటకో బస్సు రావడంతో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇండ్లకు వెళ్లారు. ఆర్టీసీ అధికారులకు ప్రిన్సిపాల్ డాక్టర్ అర్చన ప్రియదర్శిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



తిమ్మాపూర్: నుస్తులాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్/మానకొండూర్ రూరల్/శంకరపట్నం, జనవరి4: ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. తిమ్మాపూర్ మండలం పొరండ్ల, నుస్తులాపూర్, మానకొండూర్ మండలం పచ్చునూర్‌లో గురువారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. శంకరపట్నం మండలం కన్నాపూర్, లింగాపూర్ గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. ఆయా చోట్ల ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఇంటికి ఒక్కటే దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈనెల 6న సాయంత్రం 6 గంటల వరకే దరఖాస్తులు తీసుకుంటామని చెప్పారు. సర్పంచులు రావుల రమేశ్, రెడ్డి త్రివేణి, వసంత, సుష్మ, వసంత, రేణుక, ఎంపీటీసీలు మోతె భాగ్యలక్ష్మి, మాతంగి లక్ష్మి, కొత్త తిరుపతిరెడ్డి, చింతల రజిత, మానకొండూర్ వైస్ ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, తిమ్మాపూర్ మండల ప్రత్యేకాధికారి జయశంకర్, తహసీల్దార్ కనకయ్య, ఎంపీడీవోలు రవీందర్ రెడ్డి, శ్రీవాణి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రాంనగర్, డిసెంబర్ 4: జిల్లాలో ఏర్పాటు చేసే భరోసా సెంటర్‌లో ఏడాది కాలపరిమితితో తాత్కాలిక ప్రాతిపదికన పని చేయడానికి ఆసక్తి గల మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీపీ అభిషేక్ మహంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిలర్ కం సెంటర్ కోఆర్డినేటర్ పోస్టు 1, లీగల్ సపోర్టింగ్ పర్సన్ 1, సపోర్టు పర్సన్ 1, ఏఎన్ఎం ఒక పోస్టు ఉన్నట్లు పేర్కొన్నారు. బడ్జెట్ ప్రకారం ప్రతి సంవత్సరం పొడగిస్తారని తెలిపారు. వెబ్ సైట్ https:// womensafetywing.telangana.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాత

హుజూరాబాద్‌టౌన్, జనవరి 4: ప్రభుత్వ పథకాలకు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోవాల్సిన విధానంపై గురువారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు టీం లీడర్ వడ్లకొండ అనిల్ ఆధ్వర్యంలో కళాకారులు పట్టణంలో కళాజాత నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రాధికా శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ నిర్మలాశ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీలకు విద్యార్థిని ఎంపిక

సంజన

కొత్తపల్లి, జనవరి 4: కరీంనగర్‌లోని ఆర్ఆర్ కరాటే అకాడమీ విద్యార్థిని సంజన జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు అకాడమీ చీఫ్ కోచ్ గౌరు రాజిరెడ్డి తెలిపారు. సంజనను జిల్లా జడ్జి ప్రతిమ, ఎస్జీఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్, జూడో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, తదితరులు అభినందించారు.

ఉద్యోగాలకు అల్ఫోర్స్ విద్యార్థినుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి

కమాన్‌చౌరస్తా, జనవరి 4: హైదరాబాద్‌కు చెందిన అంకుర సంస్థ ప్రూటోహూలిక్స్‌లో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల బీఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థినులు అక్షయ, తనుజ, అఖిల ఉద్యోగం సాధించినట్లు కరస్పాండెంట్ వీ రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థినులను గురువారం ఆయన అభినందించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాళ్లు, టీపీవో డాక్టర్ విజయలక్ష్మి, చంద్రశేఖర్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మెస్ ఛార్జీలు విడుదల చేయాలి



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

తెలంగాణచౌక్, జనవరి 4: పెండింగ్‌లో ఉన్న మెస్ ఛార్జీలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ, జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు రోహిత్, శ్రీజ, శివకుమార్, రాజేశ్, అశోక్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐకి శుభాకాంక్షల వెల్లువ

వీణవంక, జనవరి 4: వీణవంక ఎస్ఐ వంశీకృష్ణను గురువారం పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉదారపు నరసింహాచారి, ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్ నాయకులు ఎస్ఐ వంశీకృష్ణకు శాలువాకప్పి సన్మానించారు.

ఏరియా దవాఖాన తనిఖీ

ముస్కాన్‌పై సమీక్ష నిర్వహిస్తున్న ప్రత్యేకాధికారులు

హుజూరాబాద్‌టౌన్, జనవరి 4: హుజూరాబాద్ ఏరియా దవాఖానను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ లలితాదేవి గురువారం తనిఖీ చేశారు. బీపీ, పీపీ యూనిట్, ఐసీటీసీ, హెల్ప్ డెస్క్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముస్కాన్ ప్రత్యేకాధికారులు డాక్టర్ ఎస్ శ్రీలక్ష్మీ, డాక్టర్ ప్రేమాన్న, కరీంనగర్ ప్రధాన దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణప్రసాద్, హుజూరాబాద్ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజేందర్‌రెడ్డి, ఆర్ఎంవోలు డాక్టర్ సుధాకర్‌రావు, డాక్టర్ నారాయణరెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో ఆఫీస్ సిబ్బంది పంజాల ప్రతాప్, సాజిద్ హుస్సేన్, నేషనల్ హెల్త్ మిషన్ తులసి రవీందర్ పాల్గొన్నారు. అనంతరం మామిళ్లవాడ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి ఉపకేంద్రానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.

బాధితులకు గోవు అందజేత

కుమారస్వామి-పద్మ దంపతులకు గోవును అప్పగిస్తున్న వీహెచ్‌పీ బాధ్యులు

శంకరపట్నం, జనవరి 4: మొలంగూర్‌లో కొందరు దుండగులు ఓ ఆవును అపహరించి వధించిన ఉదంతం చోటు చేసుకోగా, వీహెచ్‌పీ ప్రతినిధులు బాధిత కుటుంబానికి ఓ గోవును అందజేశారు. విశ్వ హిందూ పరిషత్ గో రక్షక్ విభాగ్ ప్రముఖ్ ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తమ గోవును అందజేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ కార్యదర్శి కర్మ కొండ రాజయ్య, గో రక్షక్ ప్రముఖ్ గిరిధర్‌లాల్, దండు కొమురయ్య, దాసారపు నరేందర్, బోడ తిరుపతిరెడ్డి, గొలిపెల్లి వెంకటేశ్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

చొప్పదండి, జనవరి 4: శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. చొప్పదండి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ 9వ వార్షికోత్సవంలో భాగంగా ఆలయ కమిటీ ఆహ్వానం రాగా ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, భక్తులు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఎంపీ ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. స్వామి కృపా కటాక్షాలు ఎల్ల వేళలా ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బొడిగె వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, గురు స్వాములు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ మహోత్సవ్ కోసం స్థల పరిశీలన

మానకొండూర్ రూరల్, జనవరి 4: ఈ నెల 9న కొండపల్కలలో నిర్వహించనున్న వికసిత్ భారత్ మహోత్సవానికి సభా స్థలాన్ని గురువారం పరిశీలించారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో పాటు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ హాజరవుతున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్ల వంశీధర్ రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుర్రాల వెంకట రెడ్డి, స్వచ్ఛ భారత్ జిల్లా కో ఆర్డినేటర్ కిషన్ స్వామి, ఎస్‌బీఎం రమేశ్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు దూలం కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి హనీఫ్ పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

హుజూరాబాద్‌టౌన్, జనవరి 4: హుజూరాబాద్ ప్రభుత్వ దవాఖానలో సమయపాలన పాటించనిన వైద్య సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ డీపీవో ఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి గురువారం ఆర్ఎంవో సుధాకర్‌రావుకు వినతి పత్రం ఇచ్చారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే వైద్యులపై చర్యలు తీసుకోకపోతే తమ సంఘం ఆధ్వర్యంలో దవాఖాన ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నాయకులు వంశీ, రవీందర్, రాజు పాల్గొన్నారు.

టిప్పర్ దగ్ధం

గంగాధర, జనవరి 4 : ప్రమాదవశాత్తూ మంటలు అంటుకుని టిప్పర్ కాలిపోయిన ఘటన ఒదార్యంలో గురువారం జరిగింది. గ్రామస్తుల కథనం మేరకు... ఒద్యారంలోని ఓ గ్రానైట్ క్వారీకి చెందిన టిప్పర్ స్థానికంగా ఉన్న పెట్రోల్ పంపులో డీజిల్ పోయించుకోవడానికి వచ్చింది. అకస్మాత్తూగా టిప్పర్‌లో మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన బంకు సిబ్బంది మంటలు ఆర్పివేశారు.

పిల్లలను బడిలో చేర్పించాలి

మానకొండూర్, జనవరి 4: సమగ్రశిక్షా ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీలో చేపట్టిన బడిబయటి పిల్లల సర్వే కార్యక్రమాన్ని గురువారం జిల్లా సమగ్రశిక్షా కోఆర్డినేటర్లు కే అశోక్‌రావు, ఆంజనేయులు పరిశీలించారు. ఇందులో 6 నుంచి 14 నుంచి 19 ఏళ్ల వయసు గల పాఠశాల/కళాశాల మానేసిన పిల్లలను గుర్తించి వారిని తిరిగి విద్యాసంస్థల్లో చేర్పించడానికి అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సీఆర్పీ, ఐఈఆర్పీ గ్రామాల్లో బడి మానేసిన పిల్లల వివరాలు సేకరిస్తున్నారు. నోడల్ అధికారి శ్రీనివాస్, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు షహనాజ్ ఫాతిమా, ఉపాధ్యాయుడు నయీమొద్దీన్, సీఆర్పీ వాసంతి పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఏడుగురికి జైలు

రాంనగర్ డిసెంబర్ 4: నగరంలో తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 29 మందిని కోర్టులో హాజరు పరుచగా ఏడుగురికి జైలు శిక్ష, జరిమానా విధించారు. మిగిలిన 22 మందికి జరిమానాతో సరిపెట్టారు. ఇద్దరికి పది రోజుల చొప్పున జైలు, జరిమానా, ఐదుగురికి మూడు రోజుల జైలు, రూ. 13,000 జరిమానా విధించారు. 22 మందికి రూ. 42500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. జైలు శిక్ష పడిన వారి లైసెన్స్‌లు కూడా సస్పెండ్ చేయడానికి ఆర్టీవో కార్యాలయానికి సిఫారసు చేస్తామని ట్రాఫిక్ ఏసీపీ మహ్మద్ సర్వర్ తెలిపారు.

కొనసాగుతున్న ప్రజాపాలన

వీణవంక, జనవరి 4: మండలంలోని మల్లన్నపల్లిలో 210, మల్లారెడ్డిపల్లిలో 613, మామిడాలపల్లిలో 1329, నర్సింహులపల్లిలో190 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ తిరుమల్ రావు తెలిపారు. ప్రజాపాలనను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ సందర్శించారు.

ఏపీ సీఎంకు ఎమ్మెల్యే పాడి స్వాగతం

వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్‌టౌన్, జనవరి 4: బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ మొదటి సీఎం కేసీఆర్‌ను పరామర్శించేందుకు గురువారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ మాజీ మంత్రులు శ్రీనివాస్‌యాదవ్, మహమూద్ అలీ తదితరులున్నారు.

టీఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా అఫ్జలుద్దీన్

అఫ్జలుద్దీన్, సుమంత్‌రావును సత్కరిస్తున్న టీఎన్జీవోస్ కేంద్ర, జిల్లా సంఘం బాధ్యులు

కొత్తపల్లి, జనవరి 4: డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ అఫ్జలుద్దీన్ టీఎన్జీవోల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా, జిల్లా పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వెలిచాల సుమంత్‌రావు అర్బన్ కార్యదర్శిగా నియమితులయ్యారు. వారిని ఏకగ్రీవంగా నియమిస్తూ గురువారం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగెం లక్ష్మణ్‌రావు తీర్మానం చేశారు.

శ్రీరామ జన్మభూమి అక్షింతలకు పూజలు

కమాన్‌చౌరస్తా, జనవరి 4: అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నుంచి వచ్చిన అక్షింతలకు గురువారం మంకమ్మతోట వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అంతకుముందు శోభాయాత్రతో అక్షింతలను ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం వాటిని గడపగడపకూ పంచారు. కార్యక్రమంలో అర్చకులు పీచర నరసింహాచార్యులు, రామాచార్యులు, వ్యవస్థాపక ధర్మకర్త శ్రీనివాస్, ఈవో శ్రీనివాస్, నిర్వాహకులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌టౌన్, జనవరి4: అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు గురువారం హుజూరాబాద్‌లోని శ్రీ రామాలయంలో పూజలు చేసి వితరణ చేశారు. పట్టణంలోని సిద్ధార్థనగర్ కాలనీలోని లక్ష్మీగణపతి దేవాలయంలో పండిళ్ల భాస్కర్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి కాలనీలో ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేశారు. కౌన్సిలర్ స్వరూప–ముత్యంరావు, సిద్ధార్థనగర్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ సాగి వీరభద్రరావు, కమిటీ సభ్యులు మనోజ్, వెంకట్‌రెడ్డి, శ్రీహరి, అంబరీష, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

హుజూరాబాద్‌టౌన్: మంగళ హారతితో వచ్చి అక్షింతలు తీసుకుంటున్న మహిళ